# బాప్తిస్మము: ముందు కావలసినవి/ఆశీర్వాదములు

బాప్తిస్మానికి సంబంధించిన అనేక సత్యాలు ఎలా చెప్పబడ్డాయంటే – బాప్తిస్మానికి అనేక రకాలైన ఉద్దేశాలున్నాయన్నట్టు నమ్మేలా చెప్పబడ్డాయి. ప్రశ్నలో ఉన్న ప్రతిపాదనలు అనేక ఉద్దేశాలతో చేర్చబడ్డవి కావు, అవి నాలుగు వర్గాల్లో పడతాయి:

ఎ. **ముందు కావలసినవి** – కార్యాలు, స్వభావ లక్షణాలు, ఒక వ్యక్తి బాప్తిస్మం పొందడానికి గాను అవసరమైన మూలాధారాలు.

బి. **బాప్తిస్మమందు వెదకే ఆశీర్వాదములు** – కోర్కెలు పలు విధాలుగా వర్ణించబడ్డాయి. అయితే దేవునితో ఉన్న తప్పు బాంధవ్యాన్ని ఒప్పుగా చేసికొనడానికి గాను అవసరమైన మూలాధారాలు.

సి. **ఒకని జీవితం మార్చుకొనడం** – రక్షింపబడ వెదకేవాని హృదయంనుండి కలిగే విధేయతకు ప్రతిఫలంగా సంభవించేది.

డి. **రక్షింపబడినవారికి లభ్యమయ్యే ఆశీర్వాదములు** – ఒకని పాపములు కడుగబడి దేవునితో సరియైన బాంధవ్యంలో ప్రవేశించేదానికి ప్రతిఫలంగా వచ్చే క్రైస్తవ జీవితంలోని ప్రతి ఉపకారము లేక ఆధిక్యత.

ఈ వర్గాలను సన్నిహితంగా చూద్దాం:

ఎ. ముందు కావలసినవి:

1. యేసును గూర్చియు, ఆయనకు కావలసినవాటిని గూర్చియు విని గ్రహించాలి (అపొ. 18:8)
2. సువార్తయందు బయలుపరచినట్లు యేసును ప్రభువుగాను రక్షకునిగాను దేవుని కుమారుడుగాను విశ్వసించడం (మార్కు 16:16)
3. మారుమనస్సు – పాపాన్ని సేవించే స్థితినుండి క్రీస్తును సేవించడానికి తీర్మానించుకొనడం (అపొ. 2:38)
4. యేసు ప్రభువని నోటితో ఒప్పుకొనడం (రోమా 10:10)
5. విస్తారమైన నీళ్లు (యోహాను 3:23), పాతిపెట్టబడి లేపబడడానికి తగినంతగా (రోమా 6:4; కొలస్సీ. 2:12)

బి. బాప్తిస్మమందు వెదకే ఆశీర్వాదములు:

1. రక్షణ (మార్కు 16:16; 1 పేతురు 3:21)
2. క్షమాపణ, మరియు పాపములను కడిగివేయబడడం (అపొ. 2:38; 22:16; కొలస్సీ. 2:12, 13)
3. క్రీస్తు శరీరంలోనికి ప్రవేశం (1 కొరింథీ. 12:13)

4. క్రీస్తులోనికి ప్రవేశం (రోమా 6:3)
5. క్రీస్తు మరణంలోనికి ప్రవేశం (రోమా 6:3)

సి. ఒకని జీవితం మార్చుకొనడం:

1. బాప్తిస్మమందు క్రీస్తు మరణంలో పాలుపొందడానికి ప్రతిఫలంగా పాపము విషయమై మరణించడం (రోమా 6:1–4; కొలస్సీ. 3:3)
2. నూతన జీవితం (జీవం) (రోమా 6:4)
3. క్రీస్తును పోలిన నూతన జీవితం (రోమా 6:5)
4. ప్రాచీన పురుషుడు సిలువ వేయబడడం (రోమా 6:6)
5. శరీరేచ్ఛలను చంపడం (రోమా 6:6)
6. పాపమునకున్న దాస్యాన్ని నాశనం చేయడం (రోమా 6:6, 18)
7. ఒకని జీవితం పాపపు అధికారంనుండి విడుదల (రోమా 6:7, 17, 18)
8. నీతికి దాస్యం (రోమా 6:18)
9. క్రీస్తును ధరించడం (గలతీ. 3:27)
10. ఆత్మ సంబంధంగా సున్నతిని పొందడం, శరీరేచ్ఛలను విసర్జించడం (కొలస్సీ. 2:11–13)
11. ఆత్మ సంబంధంగా జీవితాన్ని పొందడం (కొలస్సీ. 2:13)
12. తిరిగి జన్మించడం (యోహాను 3:3–5)
13. జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచడం (కొలస్సీ. 3:3)
14. క్రీస్తులో ఉన్నవారందరిలో ఏకమవడం (గలతీ. 3:28)

డి. రక్షింపబడినవారికి లభ్యమయ్యే ఆశీర్వాదములు:

1. ఆనందించడం (అపొ. 8:39)
2. పరిశుద్ధాత్మ అను వరము (అపొ. 2:38; 5:32; గలతీ. 4:6)
3. నిరీక్షణ (1 పేతురు 1:3, 4)
4. దేవునితో సహవాసము (యోహాను 14:21)
5. ఇతర క్రైస్తవులతో సహవాసము (అపొ. 2:42, 47)
6. క్రీస్తునందు వృద్ధి పొందే అవకాశం (ఎఫెసీ. 4:15)
7. క్రైస్తవులకు లభ్యమయ్యే ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదము (ఎఫెసీ. 1:3)
8. కొనసాగింపబడే దేవుని కాపుదల (హెబ్రీ. 13:5)
9. మంచి మనస్సాక్షి (1 పేతురు 3:21)

బాప్తిస్మం పొందాలంటే, (''ఎ'' క్రింద పేర్కొనబడిన) ముందు అవసరతలను నెరవేర్చాలి. పునరుత్థానుడైన మన ప్రభువు రక్తమందు నమ్మికయుంచడమే విశ్వాసమంటే. మారుమనస్సు అంటే, మన గత జీవితాలను విసర్జించి, మన జీవితాన్ని క్రీస్తుకు సమర్పించ దలచడమే. ఒప్పుకొనడంలో యేసు సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తు అని చెప్పి, మన పాపములనుండి విడిపించు ప్రభువని గుర్తించడమే (రోమా 10:9, 10).[1]

ఈ ముందు కావలసినవి లేకుండ, ఆత్మ సంబంధంగా గాని, భౌతికంగా గాని బాప్తిస్మము

అంగీకరింపకూడదు లేక పొందకూడదు. దీని వెంట మారిన జీవితం రాదు.

(''బి'' క్రింద) ''బాప్తిస్మమందు వెదకే ఆశీర్వాదములు'' అనే వర్గం క్రింద పేర్కొనబడిన ప్రతిదీ పాపక్షమాపణయందును, దేవునితోను, క్రైస్తవులతోను నూతన బాంధవ్యమందు ప్రవేశించడంలో చేర్చబడ్డాయి. మనం బాప్తిస్మం పొందినప్పుడు, దేవునితో మనకున్న తప్పు బాంధవ్యాన్ని ఒప్పుగా చేసికొంటున్నట్లు మనం అర్థం చేసికోవాలి. ఈ గ్రహింపు లేకుండ, యేసు రక్తం మీద విశ్వాసం ఉంచడానికి వీలుపడదు. మన పాపములను కడిగి వేయడానికి ఆయన తగినవాడు (రోమా 3:25). పాపక్షమాపణ పొందడానికి మనం బాప్తిస్మం పొందుతుండగా, శుద్ధీకరించే యేసు రక్తం మీద విశ్వాసముంచక ముందు పాపక్షమాపణ కొరకైన గ్రహింపు అవసరం.

సువార్త ప్రకటింపబడినప్పుడు, ''నమ్మి బాప్తిస్మం పొందినవాడు రక్షింపబడును'' అనే క్రీస్తు ప్రభువు యొక్క ప్రతిపాదనలో ఇదే సత్యం బోధింపబడింది (మార్కు 16:16ఎ). ''లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను'' అనే వాస్తవం సువార్తలో చేర్చబడింది (1 కొరింథీ. 15:3, 4). (''నమ్మినవారు,'' ''బాప్తిస్మము పొందినవారు'') అనేవి గ్రీకులో – ఆ రెండు కార్యాలు ఒకేసారి జరగాలని సూచిస్తున్నాయి. దీనిని మనస్సులో ఉంచుకొని, ప్రభువు ప్రతిపాదనలో – బాప్తిస్మం పొందినవాడు సువార్తను నమ్మినవాడై ఉండాలన్న విషయం తెలియవస్తుంది – తన పాపముల కొరకు క్రీస్తు చనిపోయెనను సందేశం – తాను బాప్తిస్మం పొందేటప్పుడు నమ్మినవాడై యుండాలి.

(''సి'' క్రింద పేర్కొనబడినట్లు) బాప్తిస్మం వెంట క్రొత్త జీవితం రావాలని మనం గ్రహించాలి. ఆత్మ సంబంధమైన పాలుపంపులు లేని బాప్తిస్మం క్రొత్త జీవితాన్ని తేలేదు. మనం బాప్తిస్మం పొందినప్పుడు ప్రభువైన యేసు యొక్క సమాధి పునరుత్థానాలతో గల ఆత్మ సంబంధ ఫలితమే నూతన జీవితం. ''ఒకని జీవితం మార్చుకొనడం'' అనే దాని క్రింద పేర్కొనబడిన ప్రతీదీ ఈ క్రింది భావనలో యిమిడియుంది: మనం బాప్తిస్మం పొందినప్పుడు, క్షమింపబడడానికి మన గత జీవితాన్ని వదలుకొని, యేసును వెంబడించడానికి సమర్పింపబడిన నూతన జీవితాన్ని జీవిస్తాం.

రక్షింపబడినవారికి లభ్యమయ్యే ఆశీర్వాదములన్నిటిని మనం ఎన్నడూ ఎరుగకపోవచ్చు లేక గ్రహింపకపోవచ్చు. దేవునితో మనకుండిన తప్పు సంబంధాన్ని ఒప్పు చేసికొనడానికి మనం బాప్తిస్మం పొందినప్పుడు, లెక్కలేనన్ని ఆశీర్వాదములు మనకు వస్తాయి. మరియు ప్రభువైన యేసును వెంబడించడానికి సమర్పింపబడిన నూతన జీవితంలో ప్రవేశిస్తాం. క్రైస్తవ జీవితాన్ని మనం జీవించుటలో కొనసాగే కొలది (''డి'' క్రింద పేర్కొనబడిన) అనేక సంగతులు విదితమై యుంటాయి.

బాప్తిస్మాన్ని వివాహంతో పోల్చవచ్చు. వివాహం చేసికోవాలంటే, దేశ చట్టం కోరేదాన్ని ఒకడు గ్రహించాలి. వివాహ జీవితంలో ఉండే కొన్ని మేళ్లు లేక ఉపకారాలను మనం గ్రహించవచ్చు, కాని వాటిలో అన్నిటిని గ్రహింపవలసిన అవసరం లేకపోవచ్చు. వివాహ వేడుక జరిగిన అనేక సంవత్సరాల తదుపరి మిగతా ఆశీర్వాదాలను కనుగొనవచ్చు.

బాప్తిస్మం విషయంలో కూడ అదే సత్యం: మన పాపాలు క్షమింపబడడానికి ఏమి అవసరమో మనం నమ్మాలి, గ్రహించాలి. రక్షింపబడినవారు అనేక ఆశీర్వాదాలలో కొన్నింటిని మాత్రమే ఎరిగినవారమై మనం బాప్తిస్మం పొందగోరవచ్చు. అయితే బాప్తిస్మం పొందడానికి గాను ఈ క్రైస్తవ

ఆశీర్వాదాలన్నిటిని ఎరుగనవసరం లేదు. (''జ్ఞానము, విశ్వాసము, బాప్తిస్మమందలి తీర్మానము'' అనే పాఠాన్ని చూడు).

అపొ. 2:38లోని *eis* (అనేది ''లోనికి'' అని అర్థమిచ్చే గ్రీకు పదం) ''నిమిత్తము'' అని తర్జుమా చేయబడింది. అపొ. 19:5లో అదే పదం ''లో'' అని తర్జుమా చేయబడింది. పాపక్షమాపణ ''నిమిత్తము'' (Gk.: *eis*) బాప్తిస్మం పొందడంలో, ''పాపక్షమాపణను'' గూర్చి మనం గ్రహించాలి. అలాగే, మనం బాప్తిస్మం పొందేది ఏ నామం ''లోనికో'' (Gk.: *eis*) గ్రహించాలి. క్రీస్తు యొక్క అధికారంలో కాకుండా వేరే ఏ యితర నామంలో బాప్తిస్మం చెల్లేదైయుండదు – ఎందుకంటే రక్షణను తెచ్చే ఏ యితర నామం లేదు (అపొ. 4:12). *eis* అనే దానియందు గుప్తమైయున్నట్టు మనం ఏ అధికారంలోనికి బాప్తిస్మం పొందుతున్నామో ఆ నామాన్ని (అధికారాన్ని) గ్రహించి అంగీకరించవలసిన అవసరముంటుంది. అంతేగాక, మనం దేనిలోనికి బాప్తిస్మం పొందుతున్నామో అందులో పాపక్షమాపణను గూర్చి కూడా మనం గ్రహించాలి. పాపక్షమాపణ నిమిత్తం గాక బాప్తిస్మం మరి ఏ కారణాన్ని బట్టియైనా ఎలా తప్పో, అలాగే క్రీస్తు ప్రభువు యొక్క నామంలో (అధికారంలో) కాని బాప్తిస్మం సరికాదు.

---

సూచనలు

[1]ఆది భాషలో రోమా 10:9లో ''ఒప్పుకొను'' ''విశ్వాసము'' అనేవి aorist subjunctive, లో ఉంది. Subjunctive అంటే, యివి షరత్తులకు సంబంధించినవని; orist అంటే, ఒక్కసారి జరిగే సంభవాలేగాని, కొనసాగే కార్యాలు కావు. ఒకడు క్రైస్తవుడైన తరువాత క్రీస్తును యితరులతో ఒప్పుకొనడాన్ని గూర్చి పౌలు వ్రాయడం లేదు, కాని క్రైస్తవుడవ్వడానికి చేసే ఒప్పుకోలును గూర్చి వ్రాశాడు. ఇది క్రైస్తవులు కొనసాగింపవలసిన ఒప్పుకోలైయుంటే, వర్తమాన కాలము ఉపయోగించబడియుండేదే. అనుదినం క్రైస్తవులు క్రీస్తును ఒప్పుకోవాలి కాని, రక్షింపబడడానికి కాదు.